హైదరాబాదునగరములో ౩౦జూన్నాడు ప్రొద్దున వివిధస్థలములలో పోలీసువారు సనమసరించి నెంబోలీసువారుకొన్నియిండ్లసోదా చేసిరి-ఆక్టింగ్ ఎజిక్యూటివ్ ఇంజనీర్ సోమాని గోవిందలాలవ్యాసు నైజామడాక్టరు, అతనివారి ఇండ్లనుసోదాచేసిరి- కొన్నిదినాలనుండినగరంలోనజిల్లాలలోను పంచిపెట్టబడిన కరపత్రాలు, అనుప్రస్తకాలు వీరియిండ్లలోలభించినవని అంటున్నారు అవిప్రభుత్వమునకు విరుద్ధముగావ్రాయబడినట్లుగని తెలియుచున్నది-ఇదేసందర్భములో పోలీసువారు అన్యాగంథమాలవారికార్యాలయములో అనుప్రస్తకాలు మహాత్మాగాంధిగారి జీవితచరిత్రము గ్రంథాలను జప్తుచేసుకొనిపోయిరి-మరియు కేంద్ర నడిచినవారిలో కొందరిని పోలీసువారు అరెస్టుచేసినారనియు తెలియవచ్చుచున్నది-ఇవిచుమించు నాలుగురోజులక్రితము పోలీసువారుసోదాచేసి ఆక్షేపణీయమైన విషయాలుకల అనుప్రస్తకాలను దొరికించుకున్నారని తెలియవచ్చుచున్నది-

..

స్వామి రామనంద తీర్థగారిట్లు వ్రాయుచున్నారు

"క్రీ-శే-దాసప్పదేశాయి గారి మరణమునుగురించి శోకసభచేయుటకు ప్రభుత్వమువారింతవరకు సెలవియ్యలేదు కావున ప్రజలు తమవిధినిర్వర్తించవలెను-స్వర్గవాసులైన తీర్థదేశాయి గారిపట్ల తగిన గౌరవమును చూపించవలెను-కావున రాష్ట్రమంతటను ఈజూలై నాడు "దాసప్పదినము"గా జరుపవలెను-ఆదినకార్యవిధానం ముఖ్యంగా ఉండవలెను-

౧-(౧౨)గంటల ఉపవాసము-ఉపవాసము దండేమాతరముతో పరిపూర్తి చేయవలెను-

౨ క్రీ-శే-స్మారకార్థము ఆదినమంతటను

౩-అభిమానులు సభలు గావించి కాతుగం దుచేత మిగిలిన రాజకీయ నిర్బంధితులను విడుదల ప్రార్థనలుచేయవలెను-

౪-నిర్బంధితులనిమిత్తం ఐదుకాలములు ఉంచవలెను-

...

హైదరాబాదుశాస్త్రియులో నిద్రమరియు సక్కారచరిత్ర మునిడరవెకరరటు ఎక్కువగరకు ఆశ్యగారికిత్తమనియ్యబడునని కావించిగారు-

కావలెను

బొంబాయి యందలి ఒకసుప్రసిద్ధమగు భీమాసంస్థకు నిజాంరాష్ట్రమునందలి అన్నిజిల్లాలలో కాతవీమావ్యవస్థచేయుటకు చీఫ్ఏజంట్లు ఆర్గనైజర్లు, మరియు స్పెషల్ఏజంట్లు కావలయును. వ్యాపారగ్యారంటీ మరియు పూర్వ అనుభవముతో దరఖాస్తులుపంపండి.

బాక్సునెం. 520
గోలకొండపత్రిక
హైదరాబాదుదక్కన్.

హైదరాబాదుబజారుధరలు

౨౭-౯-౧౩౫౧ఫ.

కల్లా గల్లా కర్షకులకు ధరలిట్లు ఉన్నవి

విధ్యము	కల్లా గల్లా ధర
	రూ. అ. పై.
కడిమి సాంబ్లు	[illegible]
సంబల్లు	[illegible]
ఢిల్లీలోగాలు	[illegible]
రాంసాగర్లు	[illegible]
సాకట్రాం	[illegible]
"	[illegible]
అకాక్టీ	[illegible]
"	[illegible]
గోధుమలు	[illegible]
జొన్నలు	[illegible]
శనగలు	[illegible]

గోధుమలు	[illegible]
బర్తి	[illegible] అష్టరకము
బాస్సి	[illegible]
అమ్మకీ	[illegible]
పోటీరాా	[illegible]
ఎర్రగోధుమలు	[illegible]
తెల్లజొన్నలు	[illegible]
పచ్చజొన్నలు	[illegible]
శనగలు	[illegible] వరకు
కందులు ధాన్యరవి	[illegible]
మినుములు	[illegible]
పెసలు	[illegible]
కజ్జలు	[illegible]

పప్పులు	
శనగపప్పు	33
కంది "	38
పెసరపప్పు,,	[illegible]
ఉలవ "	[illegible]
మినప "	
పెసర "	[illegible]
బెల్లము	[illegible] వరకు
ఉప్పు	[illegible]
ఎల్లిగడ్డ	[illegible]
కరుగుమందిని	[illegible] వరకు కోట్లు
చక్కెర	మణుగు [౪౦ సేర్లు]
జావా	[illegible]
బొంబాయి	[illegible]
మద్రాసు	[illegible]
నిజామాబాదు	[illegible]
ఎర్రచక్కెర	[illegible]
కర్రచక్కెర	[illegible]
ఎల్లిగడ్డ మణుగు	[illegible]
ఉల్లిగ	[illegible]
	మణుగు [illegible]
కొబ్బరనూనె	[illegible]
వేరుశనగనూనె	[illegible]
నువ్వులనూనె	[illegible]
వేరుశనగనూనె	[illegible]
కిరోసిన్ (గ్యాస్, డబ్బా)	[illegible]

నెయ్యి	మణుగు ౪౦ సేర్లు
ఊరుది నెయ్యి	[illegible]
తెలంగాణా	[illegible]
వనస్పతి డబ్బాలకు	[illegible]
ప్రముదాల బస్తా	[illegible]
వేరుశనగ	[illegible]
పప్పు	[illegible]
బంగారు తులం	[illegible]
వెండి	[illegible]
"	[illegible]
సవరను	[illegible]

మారకం

హాలీ కల్దారు	[illegible]
కల్దారు హాలీలు	[illegible]

అక్కడక్కడ ధరలు ఇవి ఎలా సందేహించు ప్రకటించినట్లే యున్నవి మారలేదు.

బొంబాయి ధరలు

([illegible])	రూ. అ. పై.
([illegible])	
వెండి (రూయాను)	[illegible]
" ([illegible])	[illegible]
బంగారు (తులాను)	[illegible]
" ([illegible])	[illegible]

గమనిక..

ధరలు పరిశీలనకొరకు ఇవ్వబడినవిగా తెలుపుచున్నాము- అందుచే ఏమైన పొరపాట్లుండిన వానికి బాధ్యులము కాజాలము

భారతదేశమునకు ఆర్థికదాస్యము

బ్రిటిషువిధానముపై నెహ్రూగారి విమర్శ

ఇండియన్ నేషనల్ ప్లానింగుకమిటీ అధ్యక్షుడు జవహర్‌లాలునెహ్రూగారు జూను ౨౪వ తేదిన బొంబాయిలో విదేశపత్రికావిలేఖకుల సభలో (బ్రిటను, అమెరికా దేశాలవారు యుద్ధసమయములో చేయుచున్నట్టియు, యుద్ధము ముగిసినతరువాత చేయదలచినట్టియు పునర్నిర్మాణ కార్యక్రమమును గురించి యిట్లుచెప్పినారు:-

"యుద్ధము ముగిసినతరువాత ప్రపంచములో అన్నిదేశములలోను ఏర్పడగల నూతనవ్యవస్థను గురించి చాలమంది చెప్పినారు. కాని యుద్ధాశయాలను, శాంత్యాశయాలనుగురించియిప్పటికి నిర్ధారణగా యేమియు చెప్పనేలేదు- రాజకీయ వ్యవహారములలో జరుగుతున్న కార్యములన్నియు అందరికిని బాగా తెలిసియేయున్నవి-ఆర్థికవిషయములలో జరుగుచున్న సంగతులనుగూడమనము ముఖ్యముగా తెలిసికొనవలెను-వీటిని తెలిసికొన్న చో యుద్ధానంతరము యేమిజరుగునదియు మనకు తెలియగలదు-యుద్ధానంతరము బ్రిటనుదేశము లోతయారగు సరుకులన్నియువిదేశములలో,ముఖ్యముగా ఇండియాలో విక్రయించబడుచుండవలెననుమాటను బ్రిటిషువర్తకులుమరువలేదు-యుద్ధానంతరము బ్రిటనులోనిపరిశ్రమలకు పోటీగాయేర్పడగలపరిశ్రమలేవియు ఇండియాలో యేర్పడకుండునట్లు యీస్టరన్ గ్రూపు సప్లైయికొన్సిలువారు జాగ్రత్తపడినసంగతి సుప్రసిద్ధమే-యుద్ధానికిముఖ్యముగా కావలసియున్న సుప్రధానములైనపరిశ్రమలేవియు ఇండియాలోయేర్పడకుండ ఇండియాప్రభుత్వమువారు వాటినిచాలనిరుత్సాహపరచినారు- మొత్తముమీద ఇండియాకేవలముబ్రిటిష్‌సామ్రాజ్యప్రధానమైన దేశమునుండి ముడిసరుకులనుతెచ్చుకు సమకూర్చునదిగా ఉండవలెనని యేముఖోద్దేశముగా కనబడుచున్నది-

గ్రాడీగారి నివేదికనుగురించివిలేఖకులసభలో చెప్పినప్పుడు అనేకవిషయములనుబయటపెట్టినారు-"ఇండియాలో పెద్దయెత్తునపరిశ్రమలనేర్పరుచుటకుసౌకర్యములులేవను పాతఆక్షేపణ నేడు గ్రాడీగారుకూడా చెప్పినారు- ఇండియాలోని విఖ్యాతపారిశ్రామికుడైయుండి వీరిట్లు చెప్పుట ఆశ్చర్యమే. కానిఎవరుగాని సరే ఇండియాప్రభుత్వములో ప్రభుత్వనౌకరుగానే తన వ్యక్తిత్వమును పూర్తిగానో ల్పోయి, యంత్రప్రాయులవుదురు-

ఇండియాలోఅతిశీఘ్రముగా అన్నిపరిశ్రమలనువృద్ధినొందించుటకు కావలసినసదుపాయములేకుండుటకు వేరేదియు అనికరణకు ... ముకాగలదు. అట్లువృద్ధిచెందినగాని ఇండియాలోని సమస్యలన్నియు పరిష్కారమగుటయు ప్రజల ఆర్థికస్థితి బాగుపడుటయు జరుగదు.

నివేదికనుపూర్తిగా చదివిగాని దానినిగురించి యేమియు చెప్పడానికి వీలులేదు- ఇండియాలో ముడిసరుకులను తయారుచేయుటకే యెక్కువ శ్రద్ధవహించవలెననియు ఇండియాలో మరా మత్తులుజరుగవలెనేగాని పెద్దపరిశ్రమలుపెట్టరాదనియు అనివేదికలో వ్రాసినారని కొన్ని సూచనలవల్లమనము ఊహించుటకవకాశముకలుగుచున్నది- ఇండియాకేవలము వ్యవసాయప్రధానమైన కాలనీదేశముగామాత్రమే ఉండుటకు భారతీయులెంతమాత్రము అంగీకరించరు.

ఇండియాలోపనిచేయుచున్న "యునైటెడు కింగ్డమ్ కమర్షియల్ కార్పొరేషన్"వారికి బ్రిటిషు ప్రభుత్వమువారు సహాయమునుచేయుచు, అధికారమిచ్చియున్నారు-కొన్నిసరుకుల వ్యాపారము పై ఏకస్వామ్యాధికారము బడినది- ఇండియాప్రభుత్వము వారినిప్పుడు యీకార్పొరేషనుకు వీరికెక్కువ ప్రాముఖ్యమిచ్చుచున్నారు-అందువల్ల ఇండియానుంచి జరుగుచున్న యెగుమతి వ్యాపారమువీరి అధికారమేర్పడినది-అందువల్లవీరికి లాభము అపరిమితముగాలభించుచున్నది-ఇండియాలో చక్కెర, ఉక్కు ... గాలున్నవి-ఈ కార్పొరేషనువారి వ్యాపారమును గుర్తిగొన్నారు-కనుక ఇండియాలో ... సామానులను వీరే ఎక్కువగ ... తెచ్చి దానివిమానుకు ... అమ్ముచున్నారు, గోధుమలు, మాంసము, నూనెలు, లారీల టైర్లు మొదలైనఅనేకవస్తువులు యీకార్పొరేషనుకుగుత్తాకు యివ్వబడినవి-ఇండియాలో వర్తకసంఘములు యీ కార్పొరేషనువారిద్వారానే వ్యాపారము చేయవలెనను నిర్బంధముగూడా యేర్పడినట్లుకనబడుచున్నది-ఇదిమిక్కిలి అపఖ్యాతికరమైనవిషయము- దీనివల్ల యిప్పుడును యుద్ధానంతరమునుగూడఇండియాదేశపుఎగుమతివ్యాపారమునకు మిక్కిలిగొప్పనష్టముకలుగును-యుద్ధానంతరము బ్రిటిషువారు ప్రపంచములో యెటువంటివిర్పాటులుచేయునదిగూడ దీనివల్ల విదితమగుచున్నది- కనుక ఇండియాలో ప్రజలందరుదీనివిషయములో చాలశ్రద్ధగాపనిచేయవలెను-దీనికిభారతీయు లెంతమాత్రము అంగీకరించకూడదు-

ఇటీవల వాణిజ్యవిషయములో 'బ్రిటను అమెరికా దేశాలవారికి ఒకఒడంబడికజరిగినది- దీనిలో మిక్కిలిఆకర్షకమైనమాటలు చాలాఉన్నవి-కాని ఇండియాకుదీనివల్ల అపాయముకలిగే సూచనలున్నవి-ప్రపంచములో కొన్నిదేశాలు కేవలము పంటలనుపండించుదేశాలుగామాత్రమేఉండవలెననియు మరికొన్నిదేశాలు పరిశ్రమలదేశాలుగానుండవలెనని వీరునిశ్చయించినట్లుకనబడుచున్నది-వీరు ఇండియాను పంటలనుపండించవలసినదేశాలలో చేర్చేర్పరని కోరుచున్నది- ఇతరదేశాలకులేని యెక్కువ వాణిజ్యసదుపాయములను బ్రిటిష్ప్రభుత్వమువారికలనబడయుబడెనని అమెరికా సంయుక్తరాజ్యములప్రభుత్వమువారుకోరుచున్నట్లున్నది-బ్రిటనుకు లాభముకలిగే ప్రతివిషయములోనూ భారమంతయు ఇండియాదేశ మే భరించవలసివచ్చుచుండుట మనకనుభవసిద్ధమైనదే- ఇండియాకుకలుగనున్న యీఆపదలన్నిటినీ భారతీయులందరును స్పష్టముగా తెలిసికొనవలెను-మొదటిప్రపంచయుద్ధము ముగిసినతరువాత బ్రిటిషు ప్రభుత్వమువారు ఇండియాకుచాలాఅన్యాయముచేసిరి-వారు యీసారిమరలఅట్లుచేసినచో భారతీయులంగీకరించరని బ్రిటిషు ప్రభుత్వమువారు స్పష్టముగా తెలిసికొనవలెను- అమెరికా ప్రభుత్వమువారుచేసిన అరువుకౌలుచట్టమును యిండియాకునుగూడాఅనువర్తింపచేయునది ప్రభుత్వమువారు స్పష్టముగా తెలుపవలెను-

(హిందు)

బ్రిటిషు యుద్ధఖైదీలు

లిబియాలో ౩౫౦౦౦మంది ఖైదీలనుగాపట్టుకొంటిమని జర్మనులుప్రకటించినారు-ఈలెక్కను కలుపుకొనియుద్ధముజరుగుచున్న మొత్తము ౩ఏండ్లలో జర్మనుపక్షానికిలోచిక్కిన బ్రిటిషు సైనికుల సంఖ్య ౧౩౫౦౦౦అగును- ౧౯౪౨ మార్చినెల వరకు బ్రిటిషువారికి ౫౨౦౦౦మందిఇటాలీయులు జర్మనులు ఖైదీలుగాచిక్కినారు- బ్రిటిషువారు డన్కర్కు, నార్వే, గ్రీసుక్రీటులు, లిబియా, హాంగుకాంగు, సింగపూరులలో వరుసగా ౪౦౦౦౦,౫౫౦౦ ౧౫౦౦౦,౪౦౦౦,౧౦౦౦౦౦ ౩౦౦౦౦మందిని గోల్పోయినారు- ఇపుడుజరిగిన లిబియాయుద్ధములో ౯౦౦౦మందిని టోబ్రూకులో ౨౫౦౦౦మందిని బ్రిటిషువారుగోల్పోయిరి-

జర్మనులు ఇటాలీయులుకలిసి లిబియాలో ౧౬౨౦౦౦తూర్పుఆఫ్రికాలో౧౧౩౦౦౦మందిని యూరోపియనుజాతీయులను లిబియాలో ౧౫౦౦౦ మందిని తూర్పుఆఫ్రికాలో ౨౩౦౦౦ మందిని సామంతదేశముల జాతీయులను గోల్పోయినారు-

మహాత్ముని నూతనోద్యమము

వర్ధాలో జూన్ ౨౬వ తేదిన జరిగిన అఖిలభారత ఖాదీసంఘపు కార్యసమితి సమావేశములో కొంతమందిసభ్యులు అడిగినప్రశ్నలకు ప్రత్యుత్తరముగా గాంధిమహాత్ముడు ఇట్లుచెప్పెను:-

"సాధారణముగ నిర్మాణకార్యక్రమము సాగించువారు కాంగ్రెసుఉద్యమాలలో పాల్గొనవిషయమున నేనింతవరకుప్రతిబంధమై యుంటిని-ఎలననగా శక్తివారు కాంగ్రెసుఉద్యమాలలో చేరజాలుకుపోయిన, నిర్మాణ కార్యవిధానానికి అవాంతరము ఏర్పడును-

కాని ప్రస్తుతమునా మనస్సులోనున్న కొత్త కార్యవిధానమునుఅనుసరించి నిర్మాణకార్యక్రమము సాగించువారుగూడ జెయిళ్లకుపోవలసిన అవసరమేర్పడునని తలచుచున్నాను-ఈనూతనోద్యమములో వీరుగూడ తమవిధ్యుక్తధర్మము నెరవేర్చవలసియుండును."

ఈసంవత్సరములో అహింసపట్ల తనకుగల సంపూర్ణవిశ్వాసమును గాంధిగారు ప్రకటించిరి-

భారతదేశ రక్షణచట్టపు అమలు

సంయుక్తరాష్ట్రపు కాంగ్రెసు సంఘముయొక్క ఉపాధ్యక్షుడు మౌలానా హుసేనుఅహమదుమదానిగారు పంజాబుకు వెళ్లుచుండగా జూను ౨౫వ తేది షహరాన్పూరులో వీరినిఅరెస్టుచేసిరి-జూలై నెల౨౬వ తేదినుండి వర్ధాలోజరుగనున్న భారతకాంగ్రెసు కార్యసమితి సమావేశానికిరావలెనని మౌలానా ఆజాదుగారు మదనీ గారికి ఆహ్వానము పంపియున్నారు-

అఖిలభారత కాంగ్రెసుపరిషత్తు సభ్యుడగు బాబాసాహెబుదేశముఖు విరూళ్కరు గారిని ౨౫వ తేదిరాత్రిఅరెస్టుచేసిరి-వీరుమెనుక నాగపూరురాష్ట్రీయకాంగ్రెసుసంఘమునకు ఉపాధ్యక్షుడుగా పనిచేసినవారు-

తూర్పుబెంగాలు రైల్వేపనివారి సంఘముయొక్క కార్యదర్శియగు సుధీరకుమారముఖర్జీగారిని ౨౭వ తేదినఉదయమున పోలీసు స్పెషలు బ్రాంచివారు అరెస్టుచేసిరి.

చందాదారులకు మనవి

మాచందాదారులు జాబులు వ్రాయునపుడు చందానెంబరు తెలుపుటలేదు, తమచందానెంబరు తమ విలాసమునకు పైనయుండును. పైకొనిదము ఉంచునపుడు గమనించి తెలుపగలరు-

మేనేజరు, గోలకొండపత్రిక

మనకొత్త ఆర్థికమంత్రి

గులాం మొహమ్మదు గారు ౧౮౯౫ ఆగస్టు నెలలో లాహోరులో జన్మించిరి. అలీఘరు విశ్వవిద్యాలయమున ఆర్థిక శాస్త్రమునందును, న్యాయశాస్త్రమందును పట్టములను పొందిరి. ౧౯౨౦లో శ్రీవారు ఇండియను ఆడిట్ అండ్ అకౌంట్సు సర్వీసులో చేరిరి. రైల్వేలలో కొన్నాళ్లు పనిచేసిరి. ౧౯౨౫లో శ్రీవారు భారతప్రభుత్వ రైల్వేబోర్డుకు డిప్యూటీ సెక్రటరీగా నియమింపబడిరి. రైల్వేయొక్క వివిధశాఖలలో స్పెషల్ డ్యూటీపై పనిచేసిరి.

౧౯౩౧లో గులాం మొహమ్మదు గారు ఛేంబర్ ఆఫ్ ప్రిన్సెస్ యొక్క అప్పటిఛాన్సలరుతో రౌండుటేబిల్ కాన్ఫరెన్సుకు వెళ్ళిరి. అక్కడ కాన్ఫరెన్సుయొక్క ఫెడరల్ ఫైనాన్సు కమిటీపై పనిచేసిరి. ౧౯౩౩లో సుపీరియర్ సర్వీసులలోని భారతీయులకు భారతరాజకీయసంస్కరణములను గూర్చి ఆలోచించుటకై ఏర్పడిన జాయింటు పార్లమెంటరీ కమిటీముందు సాక్ష్యమిచ్చిరి.

భోపాలురాజ్యమునకు కొంతకాలము శ్రీవారు రెవిన్యూ మెంబరుగా పనిచేసిరి. ౧౯౩౬లో ఇండియాకు తిరిగి వచ్చినతర్వాత శ్రీవారు పోస్ట్సు అండ్ టెలిగ్రాఫ్సు డిపార్టుమెంటుకు డిప్యూటీ డైరెక్టరు జనరల్ (ఫినాన్సు)గను, తర్వాత కమ్యూనికేషన్సు శాఖకు ఫినాన్షియల్ ఎడ్వైజరుగను నియమింపబడిరి. ఈ ఉద్యోగమునందుండి శ్రీవారు విమానయానమును బ్రాడ్‌కాస్టింగును చాలవృద్ధిలోకి తెచ్చిరి. తర్వాత శ్రీవారు చీఫ్ కంట్రోలర్ ఆఫ్ సప్లైస్‌గా నియమింపబడిరి. ఈ ఉద్యోగము పొందిన ప్రథమభారతీయులు వీరు. తర్వాత కంట్రోలర్ జనరల్ ఆఫ్ సప్లై ఇండియా పదవిని పొందిరి. శ్రీవారి వివిధసేవలు శ్రీవారి గతసంవత్సరము సి. ఐ. ఇ. బిరుదము తెచ్చెను. తమ ఉద్యోగధర్మములను నిర్వహించుటయేగాక శ్రీవారు అలీఘర్ విశ్వవిద్యాలయము యొక్క వ్యవహారములలో శ్రద్ధవహించుచు గత ఇరువదేండ్లనుండి విశ్వవిద్యాలయ కోర్టుయొక్క సభ్యులైయున్నారు. వైస్రాయి ప్రభుత్వ అధ్యక్షులై యున్న లేడీ మహిళా సంఘమునకు శ్రీవారు కొన్నాళ్లు కార్యదర్శియై యుండిరి.

(హై సమాచారం)

నల్లజెండాలెత్తినందుకు శిక్ష

వాయువ్యసార్హద్దు ౨౨౭ లేదిన తెం గాలుప్రధాని ఖాన్ సాహెబ్ గారు కాన్పూరువిమానగాపోవుచుండునప్పుడు కాన్పూర్ సెంట్రల్ స్టేషనులో ముసల్మానులు కొందరు నల్లజెండాలు తెచ్చి వారికిచూపెట్టిరి. ఆసందర్భములో ౧౧మంది ముసల్మానులను అరెస్టుచేసిరి. వారిపై రైల్వేశాసనప్రకారము అభియోగమును పెట్టగా కాన్పూరు రైల్వే మేజిస్ట్రేటు గారు విచారించి, జానుడు ౨౭వ తేదీన ఒక్కొక్కరు ముసల్మానునకు రూ ౫౦లు జుర్మానాను, అది చెల్లించనిచో ఒక నెల సాధారణ కారాగారవాసమును విధించిరి.

సింధులో బందిపోటులకు మరణదండన

సింధురాష్ట్రములో సైనికశాసనము వచ్చినది. మరి ౩ నిబంధనలు చేయబడినవి. ఇపుడు భారతరక్షణ శాసనములో చెప్పబడిన బందిపోటు చేయువారికి మరణదండన కూడ విధించవచ్చును. ఏదేని ఒక ప్రదేశమునుండి వెళ్ళిపోవలెననియు మరల అక్కడికి అధికారుల నుండి లిఖితరూపమైన అనుమతిలేకుండ రాత్రివేళ గాని పగటివేళగాని రాకూడదనియు చేయు ఆజ్ఞ నుల్లంఘించినవానికి ౧౦ ఏండ్ల కఠినకారాగారవాసశిక్షను విధించవచ్చును. మరియు ఎవరినిగాని ఒక నిర్దిష్టప్రదేశములో నివసించవలెననియు అక్కడినుండి బయటికి పోరాదనియు కూడ ఆజ్ఞ చేయవచ్చును.

మరియు ఎవరుగాని కాశ్మీరుకు కోట్రి బ్యారేజి సింధునదిని రోహ్రి కోట్రి వద్దనుండు వంతెనల మీదినుండి తప్ప అన్యమార్గమున దాటరాదు. ఈ చెప్పిన ప్రదేశంలో నదిమీదుగా పడవలను నడిపించరాదు. ఇందుకు విరుద్ధముగా వర్తించుకొనువారలు శిక్షాపాత్రులగుదురు.

పూర్వము లేనంత సేనఖర్చు

అమెరికా సంయుక్తరాష్ట్రశాసనసభలో మొదటిశాఖయగు ప్రజాప్రతినిధిసభవారు జూను ౨౭వ తేదీన ఆరాజ్యపుచరిత్రలో ఇదివరకు లేనంత గొప్పమొత్తము సేనలకొరకై మంజూరు చేసినారు. ౪,౨౨౨ కోట్ల డాలర్లు మంజూరు చేయబడినవి. ఇందులో సంయుక్తరాష్ట్రముల కావలసిన యుద్ధవస్తువులకై ౧౬,౮౦౦ కోట్ల డాలరులను ౭,౫౦,౦౦౦ మందికి గల సేన ఏర్పాటు చేయుటకు ఖర్చును ఏర్పాటు చేయబడినవి.

కరువు డిపో ఖమ్మం

[స్వ-వి]

ప్రస్తుతయుద్ధమువలన ఆహారపదార్థములకు ధరలు హెచ్చినందువలన ఖమ్మంమెట్టు రెండవ తాలూకాదారు స్థానికవర్తకులపై వారి ద్వారా యతను ఈ వ్యాపారమునుబట్టి కొంతకరువునిధి కనూను చేయుంచుచూ కరువుడిపోనొకదానిని నడిపించుచున్నారు. కూలినాలి చేసుకొనువారికి యిది ఎంతో ఉపయోగముగా నున్నది. బియ్యమునూ పావుకిలో సేరుకు చొప్పున, జొన్నలు పావుకిలోయి దుమూలకు విక్రయించుచున్నారు. కొన్ని లారీలకు జట్టీలవానిని కూడి బియ్యము మాత్రము అతి సరసమగు ధరకు విక్రయము చేయుచున్నారు.

గాంధిగారి క్రొత్త ఉద్యమము

కాంగ్రెసు కార్యనిర్వాహకసంఘముతో చర్చ

ఆచార్య కృపలానిగారిట్లు ప్రకటించినారు.

"గాంధిమహాత్ముని క్రొత్త ఉద్యమమును గురించినదానిలో వార్తాపత్రికలలో ప్రచురించబడిన ప్రారంభ ముహూర్తము భారతకాంగ్రెసు కార్యనిర్వాహకసభలో నిర్ణయించబడును. ఇప్పుడు నేనేమియు చెప్పలేను" అని ఆచార్య కృపలానిగారు ప్రకటించినారు.

వర్ధాలో భారతకాంగ్రెసు కార్యసంఘసభ పూర్తి అయినతరువాతనే మౌలానా అబుల్ కలాం ఆజాదు గారు సింధు కేగనున్నారు.

ఉత్కళ కాంగ్రెసు నాయకులలో ఒకరైన శ్రీకృష్ణ మెహతాబు గారిని భారత కాంగ్రెసు కార్యసంఘసభకు ప్రత్యేకముగా ఆహ్వానించినందున వారు జూలై ౫వ తేదీకల్లా కటకంనుంచి వర్ధాకు బయలుదేరుదురు.

మైసూరుసబ్బులకు గిరాకిఎక్కువ

యుద్ధపరిస్థితులవల్ల మైసూరుప్రభుత్వపు సబ్బుకార్ఖానాలో తయారగు సబ్బులను అడిగేవారు హెచ్చిపోయినందువల్ల ఇపుడు సంవత్సరమునకు ౩,౦౦౦ టన్నుల సబ్బులను ఉత్పత్తి చేయుచున్న దశకమునుండి సంవత్సరమునకు ౧,౦౦౦ టన్నుల సబ్బులను ఉత్పత్తి చేసినచో సం. ౧౯౪౩కి ౨,౦౦,౦౦౦ లు లాభము ఎక్కువగా కలుగునని నిర్ణయించి మైసూరుప్రభుత్వమువారు ఎక్కువ సబ్బులను తయారుచేయుటకై రూ. ౪,౦౦,౦౦౦ ఖర్చు మంజూరు చేసినారు. కాని రూ. ౩ లక్షలు ౭౦ వేల ఖర్చుతో మల్లేశ్వరం క్రొత్తపేటపరిసరమందు క్రొత్తభవనమును ఈ కార్ఖానాకొరకై కట్టించుటకు ప్రభుత్వము యుద్ధము ముగిసేవరకు ఆపియుంచుటకు నిశ్చయించినారు.

పటేలుగారితో చైనాప్రతినిధి సంభాషణ

"చైనాయిస్లామికమిషను" నాయకుడగు అబ్దుల్ ఫూగారు జూను ౨౭వ తేదిన బొంబాయిలో సర్దారువల్లభాయిపటేలుగారితోను, భూలాభాయిదేశాయిగారితోను మాట్లాడిరి. పటేలుగారితో చాలాసేపుమాటాడిరి. నాకు చైనాపట్ల సంపూర్ణమైన సానుభూతియున్నది. ఇండియాకు స్వాతంత్ర్యములేదుగనుక భారతీయులు చైనావారికి యిప్పుడు అధికమైన సహాయమును చేయజాలరు" అని పటేలుగారు చెప్పిరనియు, "ఇండియాలో సాంఘిక సమస్యలు వివాదములను పరిష్కరించగోరుచున్నాను. ఆఫ్రికాభారతీయులు యుద్ధములో పనిచేయుటకు విలుగును. యుద్ధము ముగిసినతరువాత సంధిసభలో భారతదేశప్రతినిధులకు కూడా సమానగౌరవస్థానము లభించవలెను" అని ఫూ గారు చెప్పిరనియు తెలిసినది.

లేడీ టాటా గారికి హైదరాబాదు పర్దా స్త్రీలు గతవత్సరకాలంతా కొంచము విద్యాభివృద్ధియందు జేసిరి. ఆసందర్భములో ఆంధ్రస్త్రీలలో శ్రీమతి రంగమ్మ ఓబుల్ రెడ్డి గారు ముందుగనే చేసినారు. శ్రీమతి రామచంద్రరావు గారు శ్రీమతి కలదేవి గారు హైదరాబాదులో తేనెంపు వ్యాపారము చేయుచు పార్టీలోని పనియందు నిగారము తో ఎత్తుగా తంపించిరి. వారు అన్ని ముఖ్యమంత్రుల తండ్రి పదాలను కోరిరి. లేడీ రెడ్డి గారు లేడీ టాటా గారికెల్లా ఇచ్చుటకై ప్రతిపాత్రము ఏరారు ముఖ్యముగా ప్రతి సంఘము కలసి ఉత్తరం చేసిరి. యుద్ధకార్యములందు వారు ఎట్లు అభివృద్ధినొందవలెనో సహాయము చేసినారో వివరించి చెప్పిరి. కేసరిమాలాగారు సభ్యులకు ధన్యవాదములు తెలిపిరి. లేడీ టాటా గారికి ౧౦౦౦ రూపాయల బహుమానం సమర్పించిరి. దానిని వారు యుద్ధకార్యాలకే వినియోగించుమని తెలిపిరి.

ఉపాధ్యాయుడు కావలెను

హైదరాబాదు ఎక్సెల్సియరు మిడిల్ స్కూలులో ఇంటర్మీడియటు వరకు చదివినవారును, ఇంగ్లీషు తెలుగులో బాగ బోధచేయగలవారును అగు ఉపాధ్యాయుడు కావలెను. అభ్యర్థులు ఈవారం దినాలలోపల నిజాముషాహీరోడు షరీఫు గల్లీలో స్కూలుకాపుముల్లో ఉన్నత ప్రధానోపాధ్యాయులవద్ద తమ విజ్ఞప్తులను పెట్టుకొనవలెను.

చందా వివరాలు
సంగిరము చందా ౭ హాలీ రూపాయిలు
ఆరునెలలకు ,, ౩-౧౦-౦ ,,
బ్రిటిషిండియాల్లో సంగిచందా ౬ కల్దారు
విడిప్రతిక ౦-౧-౨
పాతపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions

Best Medium For Advertisement

Volu 17 — No 17 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 2—7—1944

యుద్ధవార్తలు

(మొదటిపేజీ తరువాయి)

అక్కడినుండి సెంమైర్ళ్యూరములో బ్రిటిషుసేనలు నిలబడినవి- శత్రువుయొక్క దృష్టి ఇపుడు అలెగ్జాండ్రియాపైనున్నదని ఊహించబడుచున్నది-

రష్యాలో ఖార్కోవరంగంలో మష్కో వస్కా వద్దను ఇతరస్థలములలో నుజర్మనులు మహాప్రయత్నము చేసి ముందుకుపోగలిగిననురష్యనులు వారలను అక్కడకు తెరుకుకు తీయించిరి- సెబాస్టపోలురంగంలో కూడ జర్మనులు ముందుకుపోరలే కుండ రష్యనులు నిరోధించుచున్నారు- మరియు ఉత్తరగా జూను ౨౫ తేదినుండి క్రొత్తపోరాటము ప్రారంభమై జరుగుచున్నది- లెనిన్గ్రాడురంగంలో ఒక సయునిక స్థానమును చేరయత్నించిన జర్మనుల విమానాలలోనుండి జూను ౨౫వ తేదిన కాల్చివేయబడినవి-

బ్రిటను జర్మనీలపై విమానాలదాడులు

బ్రిటనుపై ప్రతిరోజు జర్మను విమానాల దాడులు జరుగుచునేయున్నవి- వాటిలో ఇటీవల కాంటర్బరీనగరముపై ఒకరోజు జరిగిన దాడి చాలాఘోరమైనది- అక్కడ చర్చికి తగిలినది ప్రాణనష్టము కలిగినది- జూను ౨౨వ తేదిరాత్రి ఇంగ్లాండు ఉత్తరభాగముపై బాంబులు వేయబడినవి- ఈదెబ్బలను తీవ్రమైనవి-

జర్మనీపైనను బ్రిటిషువిమానాలు ప్రతిరోజును బాంబులను వేయుచున్నవి-

జర్మనీపైనను, జర్మనీవారాక్రమించుకొనియున్న ప్రదేశాలమీదను ప్రతిరోజు రాత్రి బ్రిటిషువిమానాలదాడులు జరుగుచునేయున్నవి- అందులో కొన్ని గమనించదగిన వాటిని తెల్పెదము జూను ౨౫వ తేదిరాత్రి ౧౦౦౦కిమించిన బ్రిటిషువిమానాలు జర్మనీలో జలాంతర్గాములు తయారగుచోటగు బ్రెమెను మీదదాడిచేసినవి. మరునాడుకూడ ఆదాడి జరిగినప్రదేశమంతయు బ్రిటిషుబాంబులచే ఏర్పడిన మంటలతో నిండియుండెనట- బ్రిటిషువారివిమానాలు ౫౨ ఈదాడినుండి వాపసు రాలేదట- బ్రెమెనుపై జూను ౨౯వ తేది రాత్రి కూడ బ్రిటిషు విమానాలు కనిపించుటలేదు-

బ్రిటిషు నావల్ సముద్రములో కొపలాకాయుచుండే బ్రిటిషునౌకలు ఇటలీవారిని కొన్ని శత్రుసామగ్రినౌకలపై దెబ్బలను వేసినవి- ఒక బ్రిటిషునౌక నష్టమైనదట- అయితే ఆటి రాత్రి జర్మనునౌకలు మరికొన్నింటిపై దెబ్బలను వేసినవి- ఇట్టి ఎంగరకేసినకూడ జరిగినది

పోర్చుగల్ రాజ్య తాటస్థ్యము

పోర్చుగల్ రాజ్యప్రధానమంత్రి యగు డాక్టరు సాలాజర్ గారు జూను ౨౫వ తేదిన తనప్రజలకు బాడుకాస్టు ఉపన్యాసము చేయుచు ప్రాచీనమైనఇంగ్లాండు పోర్చుగల్ రాజ్యాల మైత్రికి భంగములేకుండ స్వచ్ఛమైన తాటస్థ్యవిధానము నవలంబించియుండగలదని చెప్పిరి-

బ్రిటనులో అమెరికా సైనిక సహాయము

అమెరికానుండి బ్రిటనుకు సైమానికులున్న గువిమానదళాలసేన చేరినది- వీరలు ఇపుడు జర్మనీవారిప్రదేశాలపై బాంబులను వేయుచుండే బ్రిటిషువిమానాలతో కలిసి దాడులను చేయునట-

కనడానుండి పరోక్ష ఓడ నిండుగా సేన బ్రిటను కు చేరినది-

డీగాలుగారిపక్షపు యుద్ధాశయములు

డీగాలుగారి యుద్ధాశయములను గూర్చి ప్రకటనలో ఇట్లున్నది- ఈయుద్ధాంతమున అన్ని రాజ్యములకు నిరస్త్రమేర్పడి అనిపాగ్యసహాయము చేసికొనుచుండు ఒకవ్యవస్థ ఏర్పడవలెను- అందులో ఫ్రాన్సుకు దాని ప్రతిష్ఠకగిన స్థానముండవలెను'' ఫ్రాన్సులో ప్రజాచే ఎన్నికొనబడిన శాసనసభ ఏర్పాటు చేయబడునియు, వ్యక్తులకు స్వాతంత్ర్యము సమత్వము, సోదరత్వము అను సిద్ధాంతములు ఫ్రాన్సును వర్తింపచేయుబడునియుకూడ ఆ ప్రకటనలోనున్నది.

రష్యా, బ్రిటనులసంధి

రష్యాబ్రిటనులు కలిసి ఇటీవల కుదుర్చుకొనిన ఒడంబడికను ఆమోదించునట్లు తెలుపు పత్రము బ్రిటిషురాజు గారు సంతకము పెట్టుట పూర్తయినది

అమెరికాలో బ్రిటిషు నౌకాధికారులు

ఆమెరికాకు బ్రిటిషునౌకాధికారి ప్రతినిధులు కొందరు అడ్మిరల్ కనింగ్‌హాంగారి నాయకత్వమున చేరినారు-

జర్మను జలాంతర్గాముల బాధ నేమంగ్నొనుటకు అమెరికాచర్య

అమెరికావారు అమెరికా సముద్రతీరానికి సమీపములో జర్మనుజలాంతర్గాములు కను

నౌకలకునష్టము కలుగకుండ చేసికొనుటకై ఆజలాంతర్గాములజాడలను ముందుగా కనిపెట్టుటకు ఇపుడు అమెరికావారిపులలో నుంచియున్న ౧౨౦౦ చిన్నకౌకలను మరికొయిచిన్నానౌకలను చేర్చుటకు నిశ్చయించినారు-

పూర్యాయలును వ్యర్థయచేయుట దండనార్హము

బ్రిటనులో షకమీద బొగ్గు వాయువు, విద్యుత్తు, మున్నగు పూర్యాయలును వ్యర్థముగా అడ్వటైజమెంటులు మున్నగువాటికివాడుకొనట దండనార్హమైనకేరముగునని బ్రిటిషుమంత్రి ఆజ్ఞాపించినాడు.

అరువుకౌలు సహాయపు బాకీ తీర్చేవిధము

రూజ్వెల్టుగారు అమెరికా సంయుక్తరాజ్యమునుండి సంయుక్తజాతులకు అరువుకౌలుపద్ధతిపై చేయబడుచుండే సాహాయ్యమును పొందుచున్నరాజ్యాలు అబాకీనితీర్చుటకు డబ్బు చెల్లించనక్కరలేదని అమెరికాకోరుటలేదనియు ఆయారాజ్యాలు వాటిశక్తికొలది నాజీలబాధనుండియు జపానీయులఆక్రమణలనుండియు ప్రపంచమునువిమోచనము చేయవలెననిమాత్రము కోరుచున్నదనియు అమెరికా శాసనసభకుగు కాంగ్రెసుకుపంపుచున్న ఆఅరువుకౌలు చట్టపు అమలునుగూర్చిన ౫వ నివేదికలో తెల్పినారు- ఇందుకు అమెరికా రాజ్యముబద్ధమై యుండునని కూడ ప్రాసినారు- యుద్ధానంతరము బాధితరాజ్యాలకు సహాయము చేయుటకొరకును, వస్తూత్పత్తి వ్యాపారములను పునరుద్ధరణచేయుటకొరకును అరువుకౌలు చట్టము వినియోగించబడుటకు అమెరికా రాజ్యము కట్టుబడియున్నదని చెప్పినారు-

నౌకావిధ్వంసాలు

జూను ౨౦వతారీఖున ఉదయము ఆస్ట్రేలియా రాజ్యపునౌకయొకటి జర్మను జలాంతర్గామిచే ముంచబడెను-ఆస్ట్రేలియా ప్రభుత్వము వారుజర్మను ప్రభుత్వాన్ని ఈవిషయమై తగినసమాధానము కోరుచు తమఆక్షేపణను తెలుపుకొనినారు-

ఇటీవలఇట్లుండ ఇంతలో మరొక ఆస్ట్రేలియానౌక జూను౨౨వతారీఖున బెర్ముడాకు ౫౦౦మైళ్ళ దూరములో జర్మనుజలాంతర్గామిచే అపబడిపరీక్షించబడినదని తర్వాత క్షేమముగా వదలివేయబడినట్లును ఇదికూడ ఆస్ట్రేలియా నాకుచేరినది- ఈరెండు వార్తలవల్లను ఆస్ట్రేలియా ప్రధాననగరమందలి పౌరులు ఆగ్రహము జెంది అల్లరులు చేయుచున్నారు-

మధ్యధరాసముద్రములో పోవుచున్న కొన్ని జర్మను సామగ్రినౌకలపై టార్పిడోలను గొంపపోవుచుండిన బ్రిటిషువిమానాలు దెబ్బలనువేయగా ఒక జర్మనునౌక మునిగినది-

జూనులో అమెరికావారి నౌకలు రెండు జలాంతర్గాములను పోరాటమునకుపయోగించునవి ముంచి వేయబడినవి-

బ్రిటిషు జలాంతర్గాములురెండు మధ్యధరాసముద్రంలో లిబియాలో నిజర్మనుసేనకు సామగ్రులనుగొనిపోవుచున్న నౌకలను నూడింటిని ముంచివేసినవట-

అట్లాంటికు సముద్రములోను మెక్సికోసముద్రములోను అమెరికావారిమాదు వాణిజ్యనౌకలు జూను నెలలో జర్మనులచే ముంచివేయబడినవి- మెక్సికో రాజ్యప్రభుత్వము రెండవ జర్మనులు టార్పిడోలు వేసినారు- చాలజననష్టమైనట్లు భయము-

ఈనౌకలుపోయినందున ఇంత్సరము మెక్సికోతీరములో ౨౦౦ లు-అవిశబలి గారు- వాటిని మెక్సికోవారు ఫకడనుకొని రు లు-

యుగోస్లావియాలో ప్రతిఘటన

యుగోస్లావియా దేశస్థులు ఒక సేనగేర్పరచి దానితో ఆదేశమందు ఇటలీ మూకలబల్గలచే కలయుచేయబడి ప్రదేశాలను పునర్రాక్రమించుకొనప్రయత్నించుచున్నారు కొంత యుగోస్లావియాదేశము హో ... కొంత, కొన్ని ఇటాలీకు ... ఇటాలీయునకకి ... నుండి పె ... కొన్ని ... తో ఇటాలీ ... యుగోస్లావియులచే ముట్టడించబడియున్నవి- ఇపుడు ఇటాలీయుసేనల ... ఉపజికొన్యామిగ్గము లగు ... ఉన్నది-

బ్రిటిషు కాలనీల భవిష్యత్తు

బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభలో జూను ౨౪వతేదిన కొలనీల అండర్ సెక్రటరీ మక్మిలన్ గారు ప్రసంగములో బ్రిటిషుకొలనీలలో

రూజ్వెల్టు,సంభాషణలలో ఇండియా

అమెరికాలో రూజ్వెల్టు,చర్చిల్ గారలు సంభాషించుకొన్నప్పుడు చైనానుగురించియు, దాని అనుబంధముగా ఇండియానుగురించియు చర్చించుకొని యుండవచ్చునని అందరలో కొందరు పార్లమెంటుసభ్యుల అభిప్రాయము మున్నట్లు అక్కడినుండి ఒకప్రత్యేక విలేఖకుడు మదరాసునందగు "హిందూ"పత్రికకు వ్రాసినాడు-బ్రిటిషుసేనలును అమెరికనుసేనలును భారతదేశమునుండి వెళ్ళిపోతే భారతదేశము చైనాకు సహాయముచేయుగలదని గాంధిమహాత్ముడు చియాంగుకైషేకు గారికి వ్రాసినారనుమన్న లేఖనొక దానిని రూజ్వెల్టుగారికి జవహర్లాలు గారుస్వయముగా వ్రాసియిచ్చినలేఖనొక దానిని కర్నల్ లూయీజాన్సన్ గారు ఇండియానుండి అమెరికాకుపోవునపుడు వెంట బెట్టుకొనిపోయి యుండెనుగదా, ఆజాన్సన్ గారు రూజ్వెల్టు,చర్చిలుగారల సంభాషణసమయములో ఆసంభాషణలుజరిగిన వాషింగ్టను నగరమందే యుండుట గమనించదగినదని పార్లమెంటుసభ్యులనుచున్నారట- చర్చిల్ గారు అమెరికాకు పోకపూర్వమే లూయీజాన్సన్ గారు సమర్పించుకొనిపోయినరెండులేఖలను రూజ్వెల్టుగారికి తెలిపియుందురనియు, అందుపైరూజ్వెల్టుగారు భారతదేశముతో దానిరక్షణవిషయమై సమాధానపడుట చాలఆవసరమని చర్చిలుగారికినొక్కి చెప్పియుందురనియు ఆపార్లమెంటు సభ్యుల తలంపుఅటుందనట్లున్నది తర్వాతలో మరలకాంగ్రెసుతో క్రొత్తగారాయబారాలుజరుగవచ్చునట-ఇదేవిషయమైభారతదేశాభిమానులుగా మాట్లాడుచుండు కొందరుపార్లమెంటుసభ్యులు ప్రభుత్వమునుఒత్తిడిచేయుచున్నారట-లిబియానుగురించిపార్లమెంటులో జరుగబోవుచర్చలో భారతదేశవిషయము నప్రస్తావించవచ్చునట-చర్చిలుగారు మరలమంత్రివర్గంలో మార్పులు జేయగలరనియు అపుడు ఆమెరికాకిబనులు మరొకరు రాగలరనియు ఊహలు రేగినవి-

—

గ్రామాల రక్షణకై బీహారు పద్ధతి

బీహారులో ఇటీవలగ్రామాలలో ఆస్తులదోపిడీలు ఎక్కువైనవి-వీటినిజరుగకుండ కాపాడుటకై గ్రామజనులే పార్టీలుగావిడ్పడి పనిచేయవలెనని యుజిల్లాలోని ఒకొక్కగ్రామానికి ఇందుకై రెండుకు పాకులా సంఘమునియు అరాష్ట్రప్రభుత్వమువారు ప్రకటించినారు- ఈపార్టీలకు గ్రామజనులే నాయకులుగానుండురు- తుపాకులు ఎక్కువగా దొరకుటలేదనియు, అందువల్లఈగ్రామరక్షకవర్గము లాఠీలుబల్లెములను ఉపయోగించుట ప్రభుత్వమువారికి అక్షేపణలేదనియు ఆప్రకటనలో తెల్పబడినది

—

మలేషియాంపోర్లు రబ్బరుసప్లై లో మలేషియా కాంపౌన్ను బ్రిటిషువారికి లేకుండాపోయినందువల్ల ఇపుడు బ్రిటిషు వారికాలనీలలో వీటిఉత్పత్తిని ఎక్కువచేయుబలసివచ్చినదనిరి- సిలోనులోను తూర్పుఆఫ్రికాలోను పడమటిఆఫ్రికాలోను ఈ రబ్బరుపంటనెక్కువచేయుటకై కృషిజరుపబడుచున్నదనిరి- బ్రిటిషువారిసేనలకు దూరదేశాలనుండి అహారపదార్థములనుచేర్చుటకు ఓడలుచాలినన్ని లేవుగనుక తూర్పుఆఫ్రికాలోను పడమటి ఆఫ్రికాలోను అహారపదార్థాలను ఎక్కువగాను త్పత్తిజేయుంచి మధ్యప్రాచ్యమందలి బ్రిటిషుసేనలను జేర్పదలచుచున్నామనిరి- మాక్మిలన్ గారి ఉపన్యాసానంతరము ఒకసభ్యుడు కొలనీలకు అట్లాంటిక్ చార్టరును వర్తింపజేయునందుకు ఆక్షేపించెను- మరొకసభ్యుడు కొలనీలకై ఒక చార్టరును వేరేప్రకటించవలసినదని కోరెను-

ఇండియాకు క్రొత్తనౌక

ఇండియానావికాదళానికి జలాంతర్గాములతో పోరాడుటకుపయోగించు ఒకనౌక పనిలో ప్రవేశపెట్టబడినది-

న్యూజిలాండులో భూకంపము

న్యూజిలాండు నార్తుఐలెండులో దక్షిణభాగమున జూను౨౪వతేదిన పెద్దభూకంపంచేచాలానష్టము కలిగినది- వెంకోలంవోనుల విలువగల నష్టమునుచున్నారు- జననష్టములేదట-

బ్రిటనులో గనులకార్మికులు

బ్రిటనులోగనులలో పనిచేయుకార్మికుల జీతాలను హెచ్చించుటకు గనులయజమానులు ఒప్పుకొన్నారు-

ఆంధ్రమహాసభ కార్యకారిణీ సంఘ నియామకము

—

నవమాంధ్రమహాసభజర్గి ఒక నెల గడచినది- అధ్యక్షులవారు నేటివరకు సభ్యులపేర్లను ప్రకటించియుండలేదు- ఈమధ్యవచ్చినవిమర్శనలను పాఠకులందరు చూస్తూనేఉన్నారు- మ॥ రామచంద్రరావుగారు మొదలగువారు౧౪మంది స్థాయిసంఘసభ్యులు రాజీనామాలిచ్చియున్నారు- వారుతిరిగి ఉండదలచినదిలేనిది తెలియకపోవడమువల్ల నతిరిగివిల్లి కలుగజేయగవలెనని వచ్చునేమోఆనోసందేహముకలుగుచున్నది కనుకదయచేసి సదరుసభ్యులు నిశ్చితాభిప్రాయమునకు వచ్చినట్లయిన వారిలో కొందరిని కార్యనిర్వాహకులుగా ఎన్నుకో వచ్చునమనుకుంటాను ఈపనిత్వరగాజరగవలెను-

శ్రీనారాయణరెడ్డి గారుగతిసభాధ్యక్షులుగా నుండి ఈసంవత్సరము కార్యదర్శిగాతీసను నియమించుకొనిమని కోరినారట- అధ్యక్షులుమిత్రవర్యుల రెడ్డిగారికి కొత్తమంది నాయకులు యుండినా గాకయింకా (౭)రు కొత్తపెద్దమనుష్యులను కోరినారట- అధ్యక్షులవారు వారికోరికనంగీకరించిన (౯)మంది కామరెడ్లు సభ్యనంకరించెదరు-

మహాసభాతత్వము బోల్షివిజంగా మారిపోగలదు ఇందుకునిజామాంధ్రులు సమ్మతించజాలరు-

మననిజాంరాష్ట్రోద్యమము తమతత్వమున నే నడుపవలసియుండును, సభకూడా రెడ్డితోనింపక అనుభవజ్ఞులగువారిని పెక్కురినిచేర్చి కొందరుమునకు కూడా స్థానమిచ్చి తమ యిష్టమయినకార్యదక్షులుంచుకొని బాధ్యతకెంట ఉద్యమమును నడపవలెననియును యుద్ధసమయమునమిక్కిలి దూరదృష్టితోదేశమును కాపాడవలెననియు అధ్యక్షులను కోరుచున్నాను-

ఇట్లు

ఏపూరు లక్ష్మణరెడ్డి

పాకాల.

—

అయిదంతస్థుల మేడ కూలుట

బొంబాయినగరంలోఫోర్టువందు ఈలోకం వీసీమూవద్ద జూను ౨౨వ తేదిసాయంకాలము ౪౹ గంటలకు నాలుగంతస్థులనిర్మాణముజరుగుచున్న ఒకపెద్దభవనము బ్రహ్మాండమైనధ్వనితో కూలిపోవటమైనది-అనిర్మాణకార్యంలో వేయిమంది పనిచేయుచుండిరి-వారిలో అయిదుగురుచచ్చినట్లును ౭౫మంది గాయపడినట్లును ౧౦౦మందికిపైగా పూడికలోపూడిపోయినట్లును తెలిసినది-

—

౧౩ గంటల సమాధి

స్వామిరజియాఖాన్ అను రంపిండ్ణయున్ను కలబురీకేశవాసియగు యోగిగోంచాలో జూను ౨౫వ తేదిన ౧౩గంటలకాలము గాలిచొరనిగోతిలో సమాధినిష్ఠులై ప్రాణాయామప్రదర్శనము చేసిరి

—

౨౭ అమర్నాదువాడనగరములో సర్-రామస్వామి మొదలియార్ గారిఅధ్యక్షతలో బ్రిటిషిండియాప్రభుత్వంయొక్క సైంటిఫిక్ఇండస్ట్రియల్ పరిశోధనసంఘముయొక్క సమావేశముజరిగెను హైద్రాబాదుమహామాత్యులుగారు దాన్ని ప్రారంభోత్సవమును జరిపిరి-ప్రారంభములో వారు స-ఖు-వ-నిజాం గారుపంపిన సందేశాన్ని చదివిరి-

స-ఖు-వ-వారుమీపరిశోధనలు విజయవంతములగును యుద్ధానికి ఉద్యోగార్థులుగా నుంటు గాక యనియాశీర్వదించిరని దేశమంపిరి- సందేశము చదివినిపించినతర్వాత మహామాత్యులు సర్-రామస్వామి మొదలియారుగారికి స్వాగతమిచ్చుచు వారుచేయుచున్న సేవ యీపరిశోధనవిషయములో ముందుకాలమువారిపేర జ్ఞాపకముండునట్లుచేసెనవారనిచెప్పిరి- హైద్రాబాదుప్రభుత్వమువారుగూడా యిట్టిపరిశోధనలే యేర్పాటుచేసినారని తెలిపిరి- ఈరాష్ట్రీయపరిశ్రమలకొరకు దేశమందుయొక్క అభివృద్ధికి చాలాముఖ్యమైనదనియు తెలిపిరి-తర్వాత సర్-మొదలియారుగారుజవాబిచ్చుచు కృతజ్ఞతలు తెల్పుచుండిరి-ఈపరిశోధన శాఖలవలన శాస్త్రీయమైన ఆశేకవస్తువులు భారతదేశమందు సిద్ధమగుమార్గములను వివరించుచు ఇప్పుడు ఈలోడ్డువారు గ్రాఫైట్, కార్బన్, ఎలెక్ట్రోడ్స్, మందులు మున్నగువిషయములపై పరిశోధనలు చేయుచున్నారని తెలిపిరి- సభాంతమందు స-ఖు-వ-నిజాంగారికి కృతజ్ఞతను తెలుపు తీర్మానము గావించిరి-

...

జీ ఏ చంద్రావర్కరుగారు శనివారంరాత్రి వారు సాయంకాలం౭గంటలకు హైద్రాబాదు హయతునగర్ టేడి థియోసాఫికల్ హాలులో "యుద్ధానంతర ఇంటియాకు సెయింట్స్"అనువిషయముపై ఇంగ్లీషులో ఉపన్యసించుచున్నారు-

...

యూ-పీ-గవర్నరుగారు ౧౩ సెప్టెంబరు దీలలో అజంటాఎల్లోరాగుహలను చూచుటకు వచ్చుచున్నారు-

...

హైద్రాబాదుమహామాత్యులుగారు సెప్టెంబరు నాడు ఢిల్లీకివెళ్ళి సెప్టెంబరు తిరిగిరానున్నారని తెలియవచ్చుచున్నది-

రంగదాసు గుజ్జవాసి అనా గ్రంథములలో ప్రమాదించిన కుబాసు చంద్రదోసు జీవితమును పుస్తకము హైద్రాబాదురాష్ట్రములో నిషేధింపబడినది-

హైద్రాబాదు డిఫెన్సుకౌన్సిల్ లో నాయకులకొందరిని నవాబులు రాజాలను కొందరిని అధికారులనుకొందరిని ప్రభుత్వంవారు ఏర్పాటుచేసినారు-దానిమొుటిసమావేశము కొంతకాలముక్రిందజరిగెను-దానివిషయమై పలువురునానుకుం సదభిప్రాయమిచ్చినారు-అదివారిగా పనిచేయగలదనియు ప్రజలకుపకారిగానుండగలదనియు పలువుర అభిప్రాయమైయున్నది-

...

లాలాగూడా, మెట్టుగూడా, చిలకలగూడాలో రైల్వేనౌకరులు సెప్టెంబరువరకు ఏసభలు న్నూఊరేగింపులున్నూ పైస్థలాలను హైద్రాబాదుప్రభుత్వానికప్పజెప్పినవిషయములో చేయకూడదనిప్రభుత్వమువారుశాసించినారు,

పైమూడుస్థలాలలో టికెట్రిపట్ చేయుదలచినవారు హైద్రాబాదునగరజిస్ట్రిక్టు కచ్చేరీలో చేయవలెను-మరియు ధనోద్భవహింసోద్భవ (దీవానిఫౌజ్దారీ) వ్యవహారములవిచారణ హైద్రాబాదునగర దీవానిఫౌజ్దారీ కచ్చేరీలలో జరుగును,

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L